www.aksharadarbar.com
అక్షర దర్బార్
voice of the people
బుధవారం 21, ఆగస్టు 2024
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :168 | పేజీలు : 04 | వెల : 05

పంచాయతీకి రంగం సిద్ధం!

- సర్పంచ్ ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ..
- ఓటరు జాబితా తయారీకి షెడ్యూల్ విడుదల..

04

రాజులా కబ్జా !

ఖాళీ జాగ కనిపిస్తే ఖతమే



గ్రేటర్ వరంగల్‌లో కొందరు కార్పొరేటర్లు భూదొంగలుగా అవతారమెత్తారు. ఖాళీ జాగా కనిపిస్తే చాలు కబ్జా చేయడమే పనిగా పెట్టుకుంటున్నారు. అమాయకులను బెదిరిస్తూ.. కొందరు బడా నేతలు, అధికారుల సహకారంతో నకిలీ డాక్యుమెంట్ల ద్వారా అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారు. భూకబ్జాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై ఏడాదిన్నర క్రితం అప్పటి సీపీ రంగనాథ్ ఇద్దరు కార్పొరేటర్లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిన సంగతి తెలిసిందే. దీంతో కొంతకాలం కార్పొరేటర్లపై బహిరంగంగా ఇలాంటి ఆరోపణలు వచ్చిన దాఖలాలు లేవు. తాజాగా హనుమకొండ పరిధిలోని ఓ కార్పొరేటర్ భూబాగోతం వెలుగులోకి వచ్చింది. హంటర్ రోడ్‌లోని జూపార్క్ సమీపంలో రూ.కోట్ల విలువ చేసే 29 గుంటల జాగపై కార్పొరేటర్ కన్నుపడింది. 20 ఏండ్ల కింద రిజిస్ట్రేషన్ అయిన భూమిపై తనకు హక్కు ఉందని బాధితులను భయభ్రాంతులకు గురిచేస్తుండటంతో వారంతా తీవ్ర ఆందోళన చెందుతున్నారు. భూమి ఇవ్వడం కుదరకపోతే ప్లాట్ల ఓనర్లు ఒక్కొక్కరు రూ. 20 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేస్తుండటంతో బాధితులు బిక్కుబిక్కుమంటున్నారు. కార్పొరేటర్ వేధింపులు పెరిగిపోతుండటంతో చేసేదేంలేక మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝాను కలిసి తమగోడు వెల్లబోసుకున్నారు. కార్పొరేటర్‌పై చర్యలు తీసుకోవాలని, తమకు రక్షణ కల్పించాలని ఫిర్యాదు చేశారు. ఈఘటన గ్రేటర్ వరంగల్‌లో కలకలంరేపుతోంది. ఇదిలా ఉంటే.. దర్జాగా 'రాజు'లా భూకబ్జాలకు పాల్పడుతున్న సదరు కార్పొరేటర్ లీలలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. కార్పొరేటర్ బాధితులు మరికొందరు సీపీని కలిసేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఈక్రమంలోనే 'అక్షరదర్బార్' చేతికి కార్పొరేటర్ కబ్జాల చిట్టా చిక్కడం గమనార్హం. - అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- బెదిరించి నకిలీ డాక్యుమెంట్లతో పాగా వేయడమే..!
- తాజాగా హనుమకొండలో ఓ కార్పొరేటర్ భూబాగోతం వెలుగులోకి..
- జూపార్క్ సమీపంలో 29 గుంటల జాగపై కన్ను!
- కార్పొరేటర్ వేధింపులతో తీవ్ర భయాందోళనలో బాధితులు
- సీపీ అంబర్ కిశోర్ ఝాను కలిసి ఫిర్యాదు
- గ్రేటర్ వరంగల్‌లో హాట్ టాపిక్‌గా మారిన లేటెస్ట్ ఘటన
- ఒక్కొక్కటిగా బయటపడుతున్న సదరు కార్పొరేటర్ లీలలు

02

ఎరుపెక్కిన హన్మకొండ

- రేపటి నుంచి సీపీఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు
- మూడు రోజులపాటు నిర్వహణ
- హాజరుకానున్న జాతీయ ప్రధాన కార్యదర్శి డీ రాజా, నారాయణ
- చారిత్రక నగరంలో ఏర్పాట్లు పూర్తి

03

హైకోర్టులో హైడ్రాకు ఊరట

- జన్వాడ ఫాంహౌస్ కూల్చివేతపై స్టే ఇచ్చేందుకు నిరాకరణ
- బీఆర్ఎస్ నేత పిటిషన్‌పై వాదనలు..
- 60 గజాలైనా, 60 ఎకరాలైనా రూల్స్ ప్రకారమేనని వ్యాఖ్య..

04

కల్లెడలో త్రిపుర గవర్నర్

- ఆర్డీఎఫ్ జూనియర్ కళాశాలలో వసతి గృహాలను
- ప్రారంభించిన నల్లు ఇంద్రసేనారెడ్డి
- ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు

04

రాణా అడ్డాగా

సెటిల్‌మెంట్లు!

సివిల్, భూ తగాదాల్లో తలదూర్చుతున్న పోలీస్ అధికారి

- అవగాహన కుదుర్చుకొని భూ వివాదాలు, ఫైనాన్స్ పంచాయతీల పరిష్కారం
- టార్గెట్ రీచ్ కావడానికి బెదిరింపులు, నిర్బంధం
- అవసరమైతే మహిళలనూ రోజుల తరబడి స్టేషన్ లోనే...
- తన రూటే సెప'రేట్' అనే రీతిలో వ్యవహరిస్తున్న ఓ పోలీస్ అధికారి
- ట్రై సిటీలో క్రైమ్ రేట్ ఎక్కువగా ఉండే రాణా పరిధిలో చర్చనీయమైన ఆయన తీరు
- బాధితుల ఫిర్యాదులతో గుర్రుగా ఉన్నతాధికారులు?

ఓపెన్ గా గంజాయి అమ్మకాలు. చాక్లెట్స్, సిగరెట్ల రూపంలో పెరిగిపోతున్న మత్తు పదార్థాల విక్రయాలు. గంజాయి సేవించి మహిళలను వెంబడిస్తున్న యువత. ఆకతాయిల వేధింపులు. రహదారులపై జనం మధ్యే ఘర్షణలు. వేర్లునుకున్న రౌడీయిజం. భూ కబ్జాలు, బెదిరింపులు, దాడులు, సెటిల్ మెంట్లు. విచ్చలవిడిగా పేకాట శిబిరాలు. పీడీఎస్ రైస్ వంటి మాఫియాలు. పెట్రేగిపోతున్న దొంగలు. వీటన్నింటిని అడ్డుకుని ప్రజలకు మేమున్నాం అనే ధైర్యం నింపాల్సిన స్థానిక పోలీస్ అధికారే అసాంఘిక శక్తులను ప్రోత్సహించేలా వ్యవహరిస్తుండటం విమర్శలకు తావిస్తుంది. స్వయంగా ఆయనే సెటిల్ మెంట్లు నిర్వహిస్తున్నారు. అంతేకాదు భూ, సివిల్ తగాదాలతో పాటు ఆదాయం సమకూరే ప్రతి అంశంలో తల దూరుస్తున్నారు. అవగాహనతో పోలీస్ స్టేషన్ అడ్డాగా తన కార్యకలాపాలు సాగిస్తున్నారు. తన రూటే సెప'రేట్' అనే రీతిలో నడుచుకుంటున్నారు. వరంగల్ మహానగరంలో క్రైమ్ రేటు అధికంగా ఉండే ఒక పెద్ద రాణాలో విధులు నిర్వహిస్తున్న ఈయన తీరు ప్రస్తుతం పోలీసు శాఖలో చర్చనీయాంశమైంది. బాధితులు తమను సంప్రదిస్తుండటంతో ఈ అధికారి తీరుపై పోలీస్ శాఖ ఉన్నతాధికారులు గుర్రుగా ఉన్నట్లు తెలిసింది. - అక్షర దర్బార్, నిఘా విభాగం

02

19 Aug 2024 - Page 1
https://www.aksharadarbar.com/epaper/clip/3896

రాణా అడ్డాగా సెటిల్ మెంట్లపై సీరియస్!

ఆ పోలీస్ అధికారి తీరుపై సీపీ ఆగ్రహం

- చిట్ ఫండ్ వివాదం, సెటిల్ మెంట్ పై నివేదికు ఆదేశాలు
- రంగంలోకి దిగిన పోలీసు శాఖలోని నిఘా విభాగాలు
- వెలుగులోకి వస్తున్న పలు ఆసక్తికర విషయాలు
- 'అక్షర దర్బార్' ఎఫెక్ట్

02

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

రాజులా కబ్జా!

ఖాళీ జాగ కనిపిస్తే ఖతమే

- బెదిరించి నకిలీ డాక్యుమెంట్లతో పాగా వేయడమే..!
- తాజాగా హనుమకొండలో ఓ కార్పొరేటర్ భూబాగోతం వెలుగులోకి..
- జూపార్క్ సమీపంలో 29 గుంటల జాగపై కన్ను!
- 20 ఏండ్ల కిందటే స్థలం కొనుగోలుదారుల పేర రిజిస్ట్రేషన్..
- 13 గుంటలు తనదేనని, 6 ప్లాట్లు తనకు చెందుతాయని హుకుం..
- కుదరకపోతే ఒక్కొక్కరు రూ. 20 లక్షలు ఇవ్వాలని డిమాండ్
- కార్పొరేటర్ వేధింపులతో తీవ్ర భయాందోళనలో బాధితులు
- సీపీ అంబర్ కిశోర్ ఝాను కలిసి ఫిర్యాదు.
- ప్లాట్లకు, తమకు రక్షణ కల్పించాలని వేడుకోలు
- గతంలో భూకబ్జా ఆరోపణలపై ఇద్దరు కార్పొరేటర్ల అరెస్ట్.. రిమాండ్
- గ్రేటర్ వరంగల్‌లో హాట్ టాపిక్‌గా మారిన లేటెస్ట్ ఘటన
- ఒక్కొక్కటిగా బయటపడుతున్న సదరు కార్పొరేటర్ లీలలు ..

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి : గ్రేటర్ వరంగల్‌లో కొందరు కార్పొరేటర్లు భూదొంగలుగా అవతారమెత్తారు. ఖాళీ జాగా కనిపిస్తే చాలు కబ్జా చేయడమే పనిగా పెట్టుకుంటున్నారు. అమాయకులను బెదిరిస్తూ.. కొందరు బడా నేతలు, అధికారుల సహకారంతో నకిలీ డాక్యుమెంట్ల ద్వారా అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారు. భూకబ్జాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై ఏడాదిన్నర క్రితం అప్పటి సీపీ రంగనాథ్ ఇద్దరు కార్పొరేటర్లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిన సంగతి తెలిసిందే. దీంతో కొంతకాలం కార్పొరేటర్లపై బహిరంగంగా ఇలాంటి ఆరోపణలు వచ్చిన దాఖలాలు లేవు. ఇటీవల తాజాగా.. హనుమకొండ పరిధిలోని ఓ కార్పొరేటర్ భూబాగోతం వెలుగులోకి వచ్చింది. హంటర్ రోడ్‌లోని జూపార్క్ సమీపంలో రూ.కోట్ల విలువ చేసే 29 గుంటల జాగపై కార్పొరేటర్ కన్నుపడింది. 20 ఏండ్ల కింద రిజిస్ట్రేషన్ అయిన భూమిపై తనకు హక్కు ఉందని బాధితులను భయభ్రాంతులకు గురిచేస్తుండటంతో వారంతా తీవ్ర ఆందోళన చెందుతున్నారు. భూమి ఇవ్వడం కుదరకపోతే ప్లాట్ల ఓనర్లు ఒక్కొక్కరు రూ. 20 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేస్తుండటంతో బాధితులు బిక్కుబిక్కుమంటున్నారు. కార్పొరేటర్ వేధింపులు పెరిగిపోతుండటంతో చేసేదేంలేక మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝాను కలిసి తమగోడు వెల్లబోస◌ుకున్నారు. కార్పొరేటర్‌పై చర్యలు తీసుకోవాలని, తమకు రక్షణ కల్పించాలని ఫిర్యాదు చేశారు. ఈఘటన గ్రేటర్ వరంగల్‌లో కలకలంరేపుతోంది. ఇదిలా ఉంటే.. దర్జాగా 'రాజు'లా భూకబ్జాలకు పాల్పడుతున్న సదరు కార్పొరేటర్ లీలలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. కార్పొరేటర్ బాధితులు మరికొందరు సీపీని కలిసేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఈక్రమంలోనే 'అక్షరదర్బార్' చేతికి కార్పొరేటర్ కబ్జాల చిట్టా చిక్కడం గమనార్హం.

- అసలేం జరిగింది..

హనుమకొండ హంటర్ రోడ్‌లోని జూపార్క్ సమీపంలో గల అవంతి స్కూల్ ప్రాంతంలో 29 గుంటల భూమి ఉంది. ఇందులో మొత్తం 14 ప్లాట్లు ఉండగా, 20 ఏండ్ల కిందటే రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఆ తర్వాత కాలక్రమంగా ప్లాట్లన్నీ చేతులు మారుకుంటూ వచ్చాయి. కొందరు ఇండ్లు కూడా కట్టుకున్నారు. అయితే తాజాగా, 29 గుంటల జాగపై అదే ప్రాంతానికి చెందిన కార్పొరేటర్ కన్నుపడింది. ఇందులో 13 గుంటలు తనదేనని, 6 ప్లాట్లు తనకు చెందుతాయని తాను సృష్టించిన డాక్యుమెంట్లతో ఓనర్లను భయాందోళనకు గురి చేస్తున్నాడు. ఎప్పుడో తాము కొనుక్కున్న జాగను ఇప్పుడు నాదే అంటే ఎలాగని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాగ ఇవ్వడం కుదరకపోతే మొత్తం 14 ప్లాట్ల ఓనర్లు ఒక్కొక్కరు రూ. 20 లక్షల చొప్పున చెల్లించాలని 'రాజు'లాగా సదరు కార్పొరేటర్ హుకుం జారీచేడయంతో ఓనర్లంతా భయాందోళనకు గురవుతున్నారు. కార్పొరేటర్ వేధింపులు ఎక్కువ కావడంతో ఇక చేసేదేంలేక మంగళవారం సీపీ అంబర్ కిశోర్ ఝాను కలిసి తమ గోడు వెల్లబోసుకున్నారు. కార్పొరేటర్ నుంచి తమ ప్లాట్లకు రక్షణ కల్పించాలని, ఆయనపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అయితే.. బాధితుల ఫిర్యాదుపై పోలీసులు ఎలా స్పందిస్తారు..? కార్పొరేటర్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. ఈక్రమంలోనే తన డివిజన్‌లోని ప్రభుత్వ భూములను కూడా సదరు కార్పొరేటర్ తన అనుచరులు, బంధువులతో కలిసి కబ్జాలకు పాల్పడుత◌ున్నాడనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

- గతంలో ఇద్దరు కార్పొరేటర్ల అరెస్ట్

నగరంలో భూకబ్జాలకు పాల్పడిన కార్పొరేటర్లు, నేతలపై ఏడాదిన్నర క్రితం అప్పటి పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రత్యేక దృష్టిసారించారు. బాధితుల నుంచి ఫిర్యాదు అందిన వెంటనే అన్ని కోణాల్లో పరిశీలించి, ఉక్కుపాదం మోపారు. ఈక్రమంలోనే 2023 జనవరిలో గ్రేటర్ వరంగల్ 7వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం.. జైలుకు తరలించడం చకచకా జరిగిపోయాయి. ఆ తర్వాత వెంటనే 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్‌యాదవ్‌పై మడికొండ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది. కాజీపేట సోమిడి ప్రాంతంలో ఐదు గుంటల భూమిని ఆక్రమించిన కార్పొరేటర్ జక్కుల రవీందర్‌ను అరెస్ట్ చేయగా న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఆయన్ను పరకాల సబ్ జైలుకు తరలించిన సంగతి తెలిసిందే. భూఆక్రమణ ఆరోపణల నేపథ్యంలో కుడా మాజీ డైరెక్టర్ రమేష్‌యాదవ్‌పైనా 2023లో కేసు నమోదు అయిన సంగతి తెలిసిందే. 386, 447, 427 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేసిన సంగతి విధితమే. ఈ వరుస ఘటనలు అప్పట్లో గ్రేటర్ వరంగల్ పరిధిలో సంచలనం సృష్టించాయి. భూకబ్జాదారుల్లో వణుకు పుట్టించాయి. మళ్లీ ఇంతకాలానికి తాజాగా మరో కార్పొరేటర్‌పై సీపీకి ఫిర్యాదు అందడం గ్రేటర్ వరంగల్‌లో హాట్‌టాపిక్‌గా మారింది.

రాణా అడ్డాగా సెటిల్ మెంట్లపై

సీరియస్!

- ఆ పోలీస్ అధికారి తీరుపై సీపీ ఆగ్రహం
- చిట్ ఫండ్ వివాదం, సెటిల్ మెంట్ పై నివేదికు ఆదేశాలు
- రంగంలోకి దిగిన పోలీసు శాఖలోని నిఘా విభాగాలు
- వెలుగులోకి వస్తున్న పలు ఆసక్తికర విషయాలు
- 'అక్షర దర్బార్' ఎఫెక్ట్

అక్షరదర్బార్, నిఘా విభాగం: పోలీసు స్టేషన్ అడ్డాగా సెటిల్ మెంట్లు చేస్తున్న పోలీసు అధికారి వ్యవహారంపై నిఘా విభాగాల అధికారులు ఆరా తీస్తున్నారు. ఆయన తాను పనిచేస్తున్న పోలీసు స్టేషన్ లో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సివిల్, భూ, ఫైనాన్స్ వివాదాలకు సంబంధించి జరిగిన సెటిల్ మెంట్లపై లోతుగా సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో పలు ఆసక్తికర విషయాలు నిఘా విభాగాల దృష్టికి వస్తున్నట్లు సమాచారం. క్రైమ్ రేట్ ఎక్కువగా, మాస్ ఏరియాతో ఉండే చారిత్రక ప్రదేశం గల వరంగల్ మహానగరంలోని ఓ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న అధికారి ఒకరు ఇటీవల ఒక చిట్ ఫండ్ వివాదంలో జోక్యం చేసుకొని పోలీసు స్టేషన్ లోనే సెటిల్ మెంట్ చేయటంపై ఈనెల 19న 'అక్షర దర్బార్' లో 'రాణా అడ్డాగా సెటిల్మెంట్లు!' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కథనం పోలీసు శాఖలోని అక్రమార్కుల్లో కలకలం సృష్టించింది. గంజాయి, మట్కా, పేకాట, భూకబ్జాలు, రౌడీయిజం, పీడీఎస్ రైస్ దందాలు సహా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు కేరాఫ్ గా ఉన్న ట్రైసిటీలోని పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఓ పోలీసు అధికారి శాంతిభద్రతల పర్యవేక్షణను పక్కనపెట్టి అక్రమంగా డబ్బుకూడబెట్టడమే లక్ష్యంగా వ్యవహరిస్తుండటం శాఖలో ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. ఈ పోలీస్ అధికారి తీరును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తీవ్రంగా పరిగణిస్తున్నట్లు సమాచారం. ఓ చిట్ ఫండ్ వివాదంలో కలగజేసుకొని చిట్ ఫండ్ యజమాని కుటుంబాన్ని రోజుల తరబడి అదుపులో పెట్టుకుని బాధితులతో పోలీస్ స్టేషన్ లోనే మాట్లాడించి సెటిల్ మెంట్ చేసిన విషయాన్ని బయటపెట్టిన 'అక్షర దర్బార్' కథనంపై సీపీ తమ శాఖలోని నిఘా విభాగాల అధికారులను నివేదిక అందజేయాలని ఆదేశించినట్లు తెలిసింది. దీంతో పోలీసు శాఖలోని స్పెషల్ బ్రాంచ్, ఇంటలిజెన్సీ విభాగాల అధికారులు మంగళవారం నుంచి రంగంలోకి దిగినట్లు సమాచారం. గతంలో పలువురు పోలీస్ అధికారులపై సస్పెన్షన్, బదిలీ వేటు పడిన ఠాణాలో ప్రస్తుతం పని చేస్తున్న ఓ పోలీసు అధికారి సాగిస్తున్న దందాలపై నిఘా విభాగాల అధికారులు తమ నెట్ వర్క్ ద్వారా సమాచారాన్ని సేకరించే పనిలో ఉన్నట్లు తెలిసింది. సదరు అధికారి ఈ పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఠాణా కేంద్రంగా సెటిల్ మెంట్లు చేస్తున్నారనేది నిఘా విభాగాల అధికారుల దృష్టికి వచ్చినట్లు సమాచారం. ఇప్పటివరకు ఆయన చేసిన సెటిల్ మెంట్లకు సంబంధించిన వివరాలనూ సేకరిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో తాజాగా రూ.లక్ష అప్పు విషయమై ఓ దుకాణ యజమానిని పిలిచి పోలీసు స్టేషన్ లో కొట్టారని వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. పదేళ్ల క్రితం తీసుకున్న అప్పు తిరిగి చెల్లించానని, తాను బాకీ లేనని ఆ దుకాణం యజమాని లబోదిబో అంటున్నా తనను సంప్రదించిన వ్యక్తి చెప్తున్న ప్రకారం అప్పు రూ.లక్ష ఇవ్వాల్సిందేనని పోలీసు అధికారి బెదిరింపులకు గురి చేస్తుండటం బయటపడినట్లు తెలిసింది. ఇలాంటివే పలు సివిల్, ఫైనాన్స్, భూవివాదాలతో పాటు ఇతర వివాదాల్లో కలగజేసుకుని ఈ పోలీసు అధికారి సెటిల్మెంట్లకు దిగుతూ డబ్బు గుంజుతున్నారనేది వెలుగులోకి వస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే బాధితులు తన దృష్టికి తెచ్చిన ఫిర్యాదులపై గుర్రుగా ఉన్న సీపీ అంబర్ కిషోర్ ఝా తాజాగా చిట్ ఫండ్ వివాదంలో సదరు పోలీస్ అధికారి కలుగజేసుకోవడం పట్ల సీరియస్ గా ఉండటం, సమగ్ర నివేదికకు ఆదేశించటం పోలీస్ శాఖలో చర్చనీయాంశమైంది. నిఘా విభాగాల సేకరణలో ఈ పోలీసు అధికారికి సంబంధించినవి ఏవేమి బయటకు వస్తాయనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

- రేపటి నుండి సీపీఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు
- మూడు రోజులపాటు నిర్వహణ
- హాజరుకానున్న జాతీయ ప్రధాన కార్యదర్శి డీ రాజా, నారాయణ
- చారిత్రక నగరంలో ఏర్పాట్లు పూర్తి

ఎరుపెక్కిన హన్మకొండ

అక్షరదర్బార్, హనుమకొండ : భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) తెలంగాణ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలకు చారిత్రక వరంగల్ మహా నగరం మరోసారి వేదిక కాబోతున్నది. ఈనెల 22 నుండి 24 వరకు మూడు రోజులపాటు హనుమకొండలో సీపీఐ కౌన్సిల్ సమావేశాలు జరగనున్నాయి. ఈమేరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ వేదికగా మూడు రోజులపాటు ఈ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశాలకు ముఖ్య అతిథులుగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ డీరాజా, జాతీయ కార్యదర్శులు డాక్టర్ కే నారాయణ, మాజీ ఎంపీ అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గసభ్యులు చాడా వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు హాజరుకానున్నట్లు తెలిపారు. సమావేశాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై, దేశంలో, రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించనున్నట్లు తెలిపారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంతో పాటు భవిష్యత్ కార్యాచరణను రూపొందించడంపై చర్చ జరుగుతుందని తెలిపారు. కాగా, సీపీఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు జరుగనున్న హనుమకొండ నగరం జెండాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లతో ఎరుపెక్కింది. ప్రధానదారుల వెంట, కూడళ్లలో ఎర్రజెండాలు రెపరెపలాడుతుండగా సమావేశాలు జరిగే హరిత హోటల్ ప్రాంతంలో జాతీయ, రాష్ట్ర నాయకులకు స్వాగతం పలుకుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

కాళేశ్వరం ఎస్సై చక్రపాణి

అక్షర దర్బార్,మహాదేవపూర్: నేటి విద్యార్థులే రేపటి పౌరులని మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా చక్కగా చదువుకొని దేశానికి వెన్నుముకగా నిలవాలని కాళేశ్వరం ఎస్సై చక్రపాణి అన్నారు. బుధవారం మండలంలోని కాళేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాలలోవిద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి గుట్కా లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదని వాటిని ఉపయోగించడం పట్ల కలిగే అనర్ధాలపై విద్యార్థులకు వివరించారు. ప్రజలను చైతన్య పరిచేందుకు విద్యార్థులు ముందుండాలని అలాగే మత్తు పదార్థాలకు బానిసైన వారి గుర్తి తెలిస్తే తమకు సమాచారం అందించాలని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి బాగుపడేలా చూస్తామని అన్నారు. మత్తు పదార్థాలను వినియోగించిన విక్రయించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీసులు పాల్గొన్నారు

పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హన్మకొండ, అక్షరదర్బార్ : క్రీడల్లో రాణిస్తున్న పిల్లలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. జాతీయ స్థాయిలో స్విమ్మింగ్ పోటీల్లో రాణించిన చిన్నారులను బుధవారం అభినందించారు. గత నెల 19 నుండి 21 తేదీ వరకు జాతీయ అండర్ వాటర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఇండియా అధ్వర్యంలో రాజస్థాన్లోని ఉదయపూర్లో నిర్వహించిన 7వ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో వరంగల్ ఆర్మూడ్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్గా పనిచేస్తున్న భిక్షపతి తనయులు కట్ల ధీరజ్ సాయి, కట్ల వేధాంశ్ పోటీల్లో స్వర్ణ, రజిత పతాకాలను సాధించారు. ఇందులో వేధాంశ్ ఫ్రీ స్టైల్ విభాగం స్వర్ణ పతకాన్ని గెలుచుకోగా, ధీరజ్సాయి మిక్స్డ్ విభాగంలో రజిత పతాకాన్ని గెలుచుకొని థాయిలాండ్లో నిర్వహించనున్న ఇంటర్నేషనల్ స్విమ్మింగ్ పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మట్లాడుతూ.. క్రీడల్లో రాణించే వారికి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం సులభమ వుతుందని అన్నారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ సురేష్కుమార్, ఆర్ఐ స్పర్జన్ రాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్ పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న సీపీ

ప్రభుత్వ కాలేజీలో ఆకస్మిక తనిఖీ

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మహాదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి భూక్య వెంకన్న బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి కళాశాలలోని రికార్డులను పరిశీలించారు. ఎంసెట్ క్లాసుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలకు హాజరుకాని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అలాగే విద్యార్థుల భవిష్యత్తు గురించి అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నర్సయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్, అధ్యాపకులు రమేష్, సమ్మయ్య, సదాశివ్, సదానందం, సంధ్య, శ్వేత, రమాదేవి, నాగలక్ష్మి, శైలజ, పోచయ్య, పిన్నయ్య పాల్గొన్నారు.

కార్యాలయాల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలంలో చదును

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండల కేంద్రంలోని సర్వే 10 లో ఉన్న 6 ఎకరాల ప్రభుత్వ భూమిని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పరిశీలించి అందులో పోలీస్ స్టేషన్, ప్రభుత్వ హాస్పిటల్, తదితర ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించేందుకు అనుకూలంగా ఉందని అన్నారు. ఆ భూమిని నడికూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాళ్ళ నవీన్ ప్రత్యేకంగా అక్కడ ఉండి చదును చేయిస్తున్నారు. త్వరలో నడికూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణాలు జరిగితే మండల కేంద్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

అక్షదర్బార్, వరంగల్ : విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకాంక్షించారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని వంచనగిరి మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలను, మోడల్ స్కూల్ వసతి గృహాన్ని బుధవారం కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, భోజనంపై ఆరా తీశారు. ఇంటర్ మీడియట్ తరగతులను కలెక్టర్ సందర్శించి ఆర్థిక, భౌతిక శాస్త్రానికి సంబంధించిన విషయాల గురించి అధ్యాపకులు, విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థులకు గుణాత్మక విద్యతోపాటు నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు ఫిర్యాదుల పెట్టె సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ నిర్వాహకులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, స్పెషల్ ఆఫీసర్ హిమబింధు, కేర్ టేకర్ అరుణ, నాయబ్ తహసీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్య శారద

కేటీకే ఓసీపీ-2లో వనమహోత్సవం

మొక్కలు నాటిన ఏరియా జీఎం హబీబ్ హుస్సేన్

అక్షర దర్బార్,భూపాలపల్లి:బుధవారం రోజున తెలంగాణ గవర్నమెంట్ ఆదేశాలమేరకు "వన మహోత్సవం-2024" కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్థానిక కేటీకే-ఓసీపీ-2 ఆవరణలో ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్ ముఖ్య అతిదిగా విచ్చేసి చెట్లను నాటడం జరిగింది, అలాగే గని అధికారులు, 2000 మొక్కల ను నాటడం జరిగిందని ఏరియా అధికార ప్రతినిధి శ్రీ కాపూరి మారుతి పర్సనల్ మేనజర్ ప్రకటనలో తెలిపారు. అనంతరం జి.యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సింగరేణి లో పచ్చదనాన్ని వాతావరణ కాలుష్యాన్ని తగ్గించాలని, పచ్చదనం లేకుంటే వాతావరణం కాలుష్యం ప్రతిఒక్కరు అనారోగ్యం పాలవుతున్నారని అందుకే ప్రతి ఒక్కరు చెట్లను నాటలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ మరియు ఎస్ ఓ టూ జియం వెంకట రామి రెడ్డి, కేటీకే-ఓసిపి-2 గని ఇంచార్జ్ మేనజర్ యండి .నజీర్, ఏరియా ఎన్విరాన్ మెంట్ అధికారి పోషమల్లు , ప్రాజెక్ట్ ఇంజనీర్ వి. కృష్ణయ్య , సర్వే అధికారి జె. వినోద్ , సీనియర్ అండర్ మేనజర్ కె. శంకర్ , గని సంక్షేమ అధికారి ప్రశాంత్ , ఐఎన్టీయుసి-వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య, ఏఐటియుసి-యూనియన్ నాయకులు - పి.నారాయణ, గని పిట్ సెక్రెటరీలు నాయకులు- పి. కృష్ణ , యండి కరీముల్లా మరియు అధికారులు, కార్మికులు పాల్గొన్నారని ఏరియా అధికార ప్రతినిధి కాపూరి మారుతి, పర్సనల్ మేనజర్ తెలిపారు.

మొక్క నాటుతున్న జీఎం హబీబ్ హుస్సేన్

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ఆర్వోఆర్ పై సీఎం సమీక్ష

హాజరైన మంత్రి కోమటిరెడ్డి, సీఎస్ శాంతికుమారి

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ అభివృద్ధిలో గేమ్ ఛేంజర్‌గా భావిస్తున్న రీజినల్ రింగ్ రోడ్ (ఆర్‌వోఆర్)పై రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ పెంచింది. తాజాగా బుధవారం ఆర్‌వోఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో నిర్వహించిన ఈ సమీక్ష సమావేశానికి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, ఎంపీ రఘువీర్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఆర్వోఆర్ ఉత్తర భాగం నిర్మాణానికి సేకరించిన భూములకు పరిహారం చెల్లింపుపై ఎన్ హెచ్ ఏఐ దృష్టిసారించింది. మరోవైపు రీజినల్ రింగ్ రోడ్డుపై ఇటీవల కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టును రహదారుల కార్యాచరణ ప్రణాళికలో చోటుకల్పించింది. ఈ నిర్ణయంతో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా జరగనున్నాయి.

వసతి గృహాలను ప్రారంభించిన నల్లు ఇంద్రసేనారెడ్డి

కల్లెడలో త్రిపుర గవర్నర్

- ఆర్డీఎఫ్ జూనియర్ కళాశాలలో వసతి గృహాలను ప్రారంభించిన నల్లు ఇంద్రసేనారెడ్డి
- ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

అక్షరదర్బార్, వర్ధన్నపేట: వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం పరిధిలోని కల్లెడ గ్రామంలో ఆర్డీఎఫ్ జూనియర్ కాలేజ్‌లో (రూరల్ డెవలప్మెంట్ ఫౌండేషన్) ఎర్రబెల్లి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో సిబ్బంది కోసం నిర్మించిన (వనితా అచ్యుతాపాయ్) వసతి గృహాలను త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి ప్రారంభించారు. కల్లెడకు వచ్చిన ఆయనకు కళాశాల సిబ్బంది, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గవర్నర్ ప్రసంగించారు. ఈసందర్భంగా పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులతోపాటు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ తదితరులు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు.

హైకోర్టులో హైడ్రాకు ఊరట

- జన్వాడ ఫాంహౌస్ కూల్చివేతపై స్టే ఇచ్చేందుకు నిరాకరణ
- బీఆర్ఎస్ నేత పిటిషన్ పై వాదనలు..
- 60 గజాలైనా, 60 ఎకరాలైనా రూల్స్ ప్రకారమేనని వ్యాఖ్య..

అక్షరదర్బార్, హైదరాబాద్ : జన్వాడ ఫాంహౌస్ విషయంలో హైడ్రాకు హైకోర్టులో ఊరట లభించింది. జన్వాడ ఫాంహౌస్ కూల్చొద్దంటూ బీఆర్ఎస్ నేత ప్రదీప్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఫాంహౌస్ కూల్చివేయకుండా స్టే ఇవ్వడానికి నిరాకరించిన ఉన్నత న్యాయస్థానం, నిబంధనల ప్రకారం ముందుకు వెళ్లాలని హైడ్రాను ఆదేశించింది. వాదనల సందర్భంగా హైడ్రాకు ఉన్న పరిధి గురించి చెప్పాలని అదనపు అడ్వకేట్ జనరల్ను (ఏఏజీ) ధర్మాసనం సూచించింది. హైడ్రా కూల్చివేతలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. పిటిషన్‌కు విచారణ అర్హత లేదని, కొట్టివేయాలన్న ఏఏజీ అభ్యర్థించారు. చెరువుల ఎఫ్టీఎల్ పరిధిని నిర్ణయించారా అని ప్రశ్నించిన హైకోర్టు.. 60 గజాలైనా, 60 ఎకరాలైనా సరే నిబంధనల ప్రకారమే కూల్చివేయాలని నిర్దేశించింది. జన్వాడలోని ఫామ్‌హౌజ్ విషయంలో నిబంధనలను పాటించాలని హైకోర్టు పేర్కొంది.

ఏసీబీ వలలో ఎంపీవో, పంచాయతీ సెక్రటరీ

- రూ. 15 వేలు లంచంతీసుకుంటూ పట్టుబడిన అధికారులు

పట్టుబడిన అధికారులు

అక్షదర్బార్, కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీవో, పంచాయతీ సెక్రటరీలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయారు. మర్కోడు మాజీ ఉప సర్పంచ్ నుంచి కాంట్రాక్ట్ బిల్లు కోసం రూ. 15 వేలు డిమాండ్ చేయగా, బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈక్రమంలోనే ఇవాళ ఎంపీవో శ్రీనివాసరావు, మర్కోడు పంచాయతీ సెక్రటరీ నాగరాజు లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధకశాఖ అధికారులు పట్టుకున్నారు.

రైతులకు కొత్తగా పంట రుణాలివ్వాలి

- తెలంగాణ కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు

మాట్లాడుతున్న మార్నేని రవీందర్ రావు

అక్షరదర్బార్, హన్మకొండ : రాష్ట్రంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డీసీసీబీ)ల సీఈఓలతోపాటు బ్యాంక్ సిబ్బందితో తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రుణమాఫీ 2024 కింద లబ్ధి పొందిన రైతులకు త్వరగతిన తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వాలని సూచించారు. అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలీడ్ ఆదార్‌లుగా ఉన్న ఎర్రర్ లను ప్రభుత్వం అనుమతితో త్వరగతిన సరియైన కాపీలను సమర్పించి రైతులకు లబ్ధి చేకూరేలా చేయాలని సూచించారు. అర్హులైన రైతుల రుణాలను ప్రభుత్వానికి సమర్పించడంలో అలసత్వాన్ని ప్రదర్శించిన సంఘాల సిబ్బందిని భాద్యులను చేయవలసిందిగా సంబధిత డిసిఓలకు సమాచారం ఇవ్వాలని సీఈఓలను ఆదేశించారు. ప్రతి సంఘాలను సందర్శించి రుణ మాఫీ పొందిన రైతులకు వీలైనంత త్వరగా తిరిగి రెన్యువల్ చేయాల్సిందిగా తద్వారా రైతులకు వానాకాలం పంటల సాగుకు పెట్టుబడి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. సమావేశంలో టెస్కాబ్ సీజీఎం జ్యోతి, జీఎం సురేఖ, డీజీఎంలు సిబ్బంది పాల్గొన్నారు.

రుణమాఫీ పేరుతో మోసం

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

అక్షర దర్బార్,తొర్రూరు: రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండిపడ్డారు. బుధవారం పెద్దవంగర మండల కేంద్రంలో రుణమాఫీ రాని రైతులు చేపట్టిన ధర్నాలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రుణమాఫీ మీద సరైన అవగాహన లేని మంత్రులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. రుణమాఫీ రాక ఆందోళనలో ఉన్న లక్షలాది మంది రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. తక్షణమే ప్రభుత్వం పూర్తిగా రుణమాఫీ చేసి అలాగే రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.

పంచాయతీకి రంగం సిద్ధం!

సర్పంచ్ ఎన్నికల పై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ..

ఓటరు జాబితా తయారీకి షెడ్యూల్ విడుదల..

అక్షర దర్బార్, హైదరాబాద్: సర్పంచ్ ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఓటరు జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం షెడ్యూల్ విడుదల చేసింది. సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నారు. ఈ జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. 9, 10 తేదీల్లో రాజకీయ పార్టీల నుంచి సూచనలు, సలహాలు స్వీకరిస్తారు. సెప్టెంబర్ 21న వార్డుల వారీగా తుది జాబితా ప్రచురించనున్నారు. ఈ మేరకు ఓటరు జాబితా తయారీపై ఈ నెల 29న కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనుంది.

- సెప్టెంబర్ 6న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ
- సెప్టెంబర్ 7 నుంచి 13వరకు అభ్యంతరాలు స్వీకరణ
- సెప్టెంబర్ 21న వార్డుల వారీగా తుది ఓటరు జాబితా
- సెప్టెంబర్ 9, 10 తేదీల్లో పార్టీల సూచనలు స్వీకరణ
- ఓటరు జాబితా తయారీపై ఈనెల 29న కలెక్టర్లతో ఎస్ఈసీ వీడియో కాన్ఫరెన్స్

ఫొటో జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ కమిటీ సన్మానం

అక్షరదర్బార్, హన్మకొండ: రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫోటో జర్నలిస్టుల అవార్డులు పొందిన క్లబ్ సభ్యులైన ఐదుగురు ఫోటో జర్నలిస్టులను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ ఘనంగా సన్మానించింది. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫోటో జర్నలిస్టులు గోకారపు శ్యాంకుమార్, వీరగోని హరీష్, చేతి శ్రీనివాస్, కుడుతాల రమేష్, మెరుగు ప్రతాప్ ను క్లబ్ కార్యవర్గం శాలువా కప్పి, మెమోంటోలు అందించి సన్మానించింది. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాంకుమార్, కొడిపెల్లి దుర్గాప్రసాదరావు, అల్లం రాజేష్ వర్మ, జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, జి దిలీప్, శ్రీకాంత్, మంచాల రాజు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.